ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం 17 ఆగస్టు 2026

### అంబర్‌పేట్ అడ్డాలో ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర..

## గోల్నాక బస్తీల్లో పబ్లిక్ ప్రాబ్లమ్స్ కంప్లీట్ క్లియర్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17:**



మన అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న గోల్నాక డివిజన్‌లోని టక్కీజైల్, ధోబీఘాట్ బస్తీల్లో పక్కా మాస్ లెవల్లో పాదయాత్ర చేసిండు. గల్లీ గల్లీ తిరుగుకుంటా పోయి బస్తీ జనం బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నడు. ఈ కొత్త కమిటీ హాల్ కట్టడం, నయా రోడ్లు వేయడం, మౌలిక వసతులు పెంచడంతో పాటు సంక్షేమ పథకాలు సక్కగా అందేలా చూస్తానని, చెప్పిన ప్రతీ పనిని పక్కాగా నెరవేరుస్తానని పబ్లిక్‌కి పవర్ ఫుల్ హామీ ఇచ్చిండు.




### టిమ్స్ తలుపులు తెరిచిన రేవంత్..

# ఇక పేదోళ్లకు

## సూపర్ స్పెషాలిటీ దవాఖానా!

- రూ.1,100 కోట్లతో.. 22.6 ఎకరాల్లో నిర్మాణం
- 1,000 బెడ్లు.. అత్యాధునిక వైద్యం.. సనత్‌నగర్‌కు కొత్త మెడికల్ బలగం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17:**

ఎర్రగడ్డలో నిర్మించిన మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డా.ఎంసీఆర్ టిమ్స్) సనత్‌నగర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వచ్చింది. ఇయ్యాల సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రిని ప్రారంభించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటైన ఈ దవాఖానా హైదరాబాద్ ప్రభుత్వ వైద్య రంగంలో కీలకంగా మారనుంది.

**రూ.1,100 కోట్ల ఖర్చు.. 1,000 బెడ్లు**

22.6 ఎకరాల్లో సుమారు రూ.1,100 కోట్ల వ్యయంతో టిమ్స్ సనత్‌నగర్‌ను నిర్మించారు. మొత్తం 1,000 పడకల సామర్థ్యంతో ఐదు ప్రధాన బ్లాకుల్లో వైద్య, పరిపాలన, రోగుల సేవలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యానికి కావాల్సిన ఆధునిక మౌలిక వసతులను అందుబాటులోకి తెచ్చారు.

**ట్రయల్ రన్‌లోనే దూకుడు.. రోజుకు 250 మందికి సేవలు**

పూర్తిస్థాయి ప్రారంభానికి ముందు ఆస్పత్రిలో ట్రయల్ రన్ నిర్వహించారు. డే కేర్ విభాగాల్లో ప్రయోగాత్మకంగా వైద్య సేవలు అందిస్తూ రోజుకు సుమారు 250 మంది రోగులకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా వైద్య విభాగాలు, సిబ్బంది, పరికరాలు, సేవల నిర్వహణను అధికారులు పరిశీలించారు.

**గాంధీ.. ఉస్మానియా.. నిమ్స్ నుంచి సిబ్బంది**

ఆస్పత్రిలో వైద్య సేవల కోసం గాంధీ, ఉస్మానియా జనరల్, నిమ్స్ నుంచి కొంతమంది సిబ్బందిని తీసుకున్నారు.

అదనంగా సుమారు 200 మంది కొత్త వైద్య సిబ్బందిని రిక్రూట్ చేశారు.

డాక్టర్లు, నర్సింగ్, ఇతర ఆరోగ్య సిబ్బందితో టిమ్స్‌ను దశలవారీగా పూర్తి సామర్థ్యంతో నడిపేందుకు సర్కారు ఏర్పాట్లు పూర్తి చేసింది.

# సర్ డ్రాఫ్ట్ లిస్ట్ వచ్చేసిందోచ్..

- ☞ ఓటర్లకు నోటీసుల దడ తెచ్చేసిందోచ్ !
- ☞ 92 లక్షల మందికి నోటీసులు.. సెప్టెంబర్ 16 డెడ్‌లైన్!
- ☞ 73 లక్షల ఓట్లు ఏఎస్డీ లిస్ట్‌లో.. పేరు లేకుంటే ఫామ్--6ఏతో అప్లై!
- ☞ తెలంగాణలో సర్ ముసాయిదా ఓటరు జాబితా రిలీజ్!
- ☞ ఎన్యుమరేషన్ తర్వాత 78.03% ఓటర్లు
- ☞ వివరాలు వెల్లడించిన సీఈవో సుదర్శన్ రెడ్డి




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17:**

తెలంగాణలో సమగ్ర సవరణ ముసాయిదా ఓటరు జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి రిలీజ్ చేసిండు. ఎన్యుమరేషన్ తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్ల వివరాలు జాబితాలో ఉన్నట్లు తెలిపారు. జాబితాలో పేరు లేకపోతే ఫామ్--6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

మరోవైపు సుమారు 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఇందులో 2002 సర్ వివరాలు లేని అన్‌మ్యాప్డ్ ఓటర్లు, వివరాల్లో పొంతన లేని అనామలిస్ ఓటర్లు ఉన్నారు. సుమారు 73 లక్షల మంది ఆబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్ లిస్ట్‌లో ఉన్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు సెప్టెంబర్ 16లోపు సమాధానం ఇవ్వాలి. క్లెయిమ్స్,

అభ్యంతరాల స్వీకరణ సెప్టెంబర్ 17 వరకు కొనసాగనుండగా.. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. మీ పేరు సర్ డ్రాఫ్ట్ లిస్ట్‌లో ఉందో లేదో చెక్ చేసుకోండి.. పేరు లేకపోతే వెంటనే అప్లై చేస్కోండి మరి...!




**యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!**

2లో



**నితిన్ నబిన్ కొత్త టీమ్ రెడీ.. పురందరేశ్వరీ, వసుంధర రాజేకు కీలక బాధ్యతలు..!**

2లో




**మోదీ కామెంట్స్ ఎఫెక్ట్- 'దిమాగీ నక్సల్ జనతా పార్టీ' పేరుతో సోషల్ మీడియాలో కొత్త అకౌంట్**

2లో



**'ఫ్రెండ్స్‌తో పడుకో'.. మొగడి దారుణ వేధింపులు.. గర్భిణీ భార్య పాపం!**

3లో



## శంభుల ఫౌండేషన్ మెగా హెల్త్ క్యాంప్..పబ్లిక్ రెస్పాన్స్ సాలిడ్, వీహెచ్ చేతుల మీదుగా !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17**

: శంభుల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో భాగ్ అంబర్‌పేట్ భరత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో మెడికోవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం పెట్టిన మెగా ఉచిత హెల్త్ క్యాంప్‌కి జనం భారీగా వచ్చి సూపర్ రెస్పాన్స్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ సలహాదారులు వి. హనుమంతరావు రిబ్బన్ కట్ చేసి ఈ క్యాంప్‌ను షురూ చేశారు. సామాన్యులకి ఇలాంటి క్యాంపులు ఎంతో ఫాయిదా అని, ప్రతీ ఒక్కరు వాడుకోవాలని విహెచ్ అన్న చెప్పారు..క్యాంప్‌లో ఫ్రీగా కంటి పరీక్షలు, గుండె చెకప్‌లు, బీపీ, షుగర్ పరీక్షలు చేసి డాక్టర్లు సక్కటి సలహాలు ఇచ్చారు. గత 10 ఏండ్లుగా సాయం రోగ నిర్ధారణ, మెడికల్ హెల్ప్, స్టూడెంట్స్‌కి చదువు సాయం అందజేస్తామని, ముందు ముందు సేవలు పెంచుతామని బాగ్ అంబర్‌పేట్ నేత శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో కాంగ్రెస్ నేతల మోతా రోహిత్, ఆర్. లక్ష్మణ్ యాదవ్ సహా పలువురు నాయకులు, బస్తీ జనం పెద్ద సంఖ్యలో ఉన్నారు.

### స్కూల్ పిల్లలకు సహారా హెల్త్ క్యాంప్ సీన్..

## రోగాలు రాకుండా మస్తు కేర్!


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17:**



సహారా ఆర్గనైజేషన్, అబాధ ఫౌండేషన్ జోడీ కలిసి మన లోకల్ నాలెడ్జ్ పబ్లిక్ స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్ పిల్లల కోసం సాలిడ్ హెల్త్ చెకప్ అండ్ అవేర్‌నెస్ క్యాంప్ పెట్టారు. డాక్టర్ నవ్య, డాక్టర్ పూజలతో పాటు ఫిదౌస్ వాలంటీర్ ముందుండి పిల్లలకు ఫుల్ చెకప్ చేశారు."రోగం వచ్చాక తిరిగే కన్నా, రాకుండా చూసుకోవడమే అసలైన గెలుపు" అని సహారా సెక్రటరీ చెప్పారు. పళ్లు ఎట్లా సక్కగా ఉంచుకోవాలి, మంచి తిండి తిని హెల్త్‌ని ఎట్లా సెట్ చేసుకోవాలని డాక్టర్లు పిల్లలకు పిచ్చ ఈజీగా అర్థమయ్యేలా చెప్పారు. అవసరమున్న పిల్లలకి డాక్టర్లు ప్రిస్క్రిప్షన్లు రాసారు. వేరే స్కూల్లోళ్లు పిలిచినా వచ్చి ఇట్లనే హెల్త్ క్యాంప్‌లు పెడతామని డాక్టర్ రాధిక చెప్పారు. ఈ ప్రోగ్రామ్‌ని సహారా సభ్యులు మమత, వాణి దగ్గరుండి సూపర్ సక్సెస్ చేశారు.

## రాంకీ వద్దు.. స్వచ్ఛ ఆటో అన్నలే ముద్దు: సీఐటీయూ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17:**



మన గ్రేటర్ పరిధిలో సాలుసాలెల్లి ఇండ్లల్లో, పెద్ద షాపింగ్ మాల్స్‌లో చెత్త ఎత్తుకుంటా బతుకుబండి గుంజుతున్న స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుల పొట్ట కొట్టొద్దని సీఐటీయూ లీడర్లు గట్టిగ నిలబడ్డరు. రాంకీ సంస్థొచ్చి పెద్ద హోటళ్లు, మాల్స్ చెత్త మేమే ఎత్తుతామని నోటీసులు ఇయ్యడం ఏంది బై అని నిలదీసిన్రు.ఈ విషయమై ప్రజావాణిలో అడిషనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన్రు. ప్రైవేట్ రాంకీని పక్కకు జరిపి, ఆటో కార్మికులకు సక్కటి ఆదరువు చూపాలని, లేకపోతే కుటుంబాలతో సహా వచ్చి జీహెచ్‌ఎంసి ఆఫీస్‌ని ముట్టడిస్తామని తెగేసి చెప్పిన్ను. స్పందించిన అధికారి పై అధికారులతో మాట్లాడి సెట్ చేస్తామని చెప్పిండు. ఈ ముచ్చటల ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రాములు, సిఐటియు నాయకులు ఎం మహేందర్ ఉన్నరు.

### జర్నలిస్టుల జాగా.. హెల్త్ కార్డు..

## పెన్షన్ పై క్లారిటీ కావాలె!



**సర్కారుకు టీడబ్ల్యూజేఎఫ్ ఫుల్ డిమాండ్లు.. మంత్రి పొంగులేటికి వినతి**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17:**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ చేసింది. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేసింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఉచిత వైద్యం కల్పించాలని కోరింది. కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్, పెండింగ్ ప్రకటనల బిల్లుల చెల్లింపు, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, రూ.10 లక్షల జీవిత బీమా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. సమస్యలను సానుకూలంగా పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు తెలిపిన్రు.



2లో

### అంతా జై శ్రీమన్నారాయణ.. ఏదులాబాద్ లో ఊపేసిన

# ఉత్సవం..!

## గోల్నాక జైస్వాల్ గార్డెన్‌లో

### మంచినీళ్ల సీన్.. మొత్తం రోడ్డు పాలు !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17:**




మన గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో కొందరి ఇండ్లల్లో సంపులు నిండిపోయి, తాగే మంచినీళ్లు రోడ్డుపై ఓవర్‌ఫ్లో అయి వృథాగా పారుతున్నాయి. ఈ పంచాయితీపై సీనియర్ బిజెపి నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ వెంటనే రెస్పాండ్ అయ్యిండు.జలమండలి డీజీఎంకి డైరెక్ట్‌గా ఫోన్ కొట్టి,మాట్లాడి ఈ మేటర్ సెటిల్ చేయాలని చెప్పిండు. అంత విలువైన తాగే నీళ్లు ఇట్ల రోడ్డుపాలు కాకుండా అధికారులు వెంటనే ఫీల్డ్ లోకి దిగాలని గట్టిగనె మాట్లాడిండు..

NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ | సోమవారం 17 ఆగస్టు 2026


# ఐటీ షేర్లకు అమ్మకాల సెగ..
## నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17

:దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది. దీంతో సెన్సెక్స్ 281.09 పాయింట్లు నష్టపోయి 77,728.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 78.35 పాయింట్లు కోల్పోయి 24,287.65 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో మదుపరులు ఆచితూచి వ్యవహరించడంతో రోజంతా ఒడుదొడుకులు కనిపించాయి.ఐటీ రంగ షేర్లు భారీగా నష్టపోయాయి. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 2 శాతం పడిపోయింది. ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. మరోవైపు మెటల్, రియల్టీ రంగ షేర్లు రాణించాయి. నిఫ్టీకి 24,400 స్థాయి కీలక నిరోధంగా మారిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



# అంతా జై శ్రీమన్నారాయణ..
## ఏదులాబాద్‌లో ఊపేసిన ఉత్సవం..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 17:

- గరుడాద్రి క్షేత్రంలో నిన్న గోదా రంగనాథుల లగ్గం..
- ఇయ్యాల ధర్జాగా రథంపై ఊరేగింపు
- ఆహా...సూడటానికి రెండు కళ్లు సాలలేవు సామీ....
- సిటీ జనం దండయాత్ర..
- నాగుల పంచమి ఊపు....భక్తుల జోషు

ఉత్తర శ్రీవిల్లిపుత్తూరులో తమిళనాడు తర్వాత మన శ్రీ గోదాదేవి సమేత మన్నారు రంగనాథస్వామి ఒకే దగ్గర కొలువైన పవిత్ర గరుడాద్రి క్షేత్రం మన మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామం. అందుకే భక్తజనం 'ఉత్తర శ్రీవిల్లిపుత్తూరు' అంటూ గుడి చుట్టూ జైజైలు కొడుతున్నారు!

**నిన్న లగ్గం.. ఇయ్యాల రథోత్సవం**

శ్రావణ మాసపు సంబురాల్లో భాగంగా నిన్న స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా జరిగితే, ఇయ్యాల రథోత్సవంతో ఊరంతా మాస్ పండుగ కళ వచ్చేసింది..పెద్ద చెరువు గట్టుకాడ.. పచ్చటి ప్రకృతి నడుమ స్వామిని సూస్తే మనసు నిండిపోవాల్సిందే ..ఆ దేవుడి దర్శనం కిక్కే వేరు భాయ్.. 600 ఏండ్ల హిస్టరీ ఉన్న ఈ గుడి బ్రహ్మోత్సవాలకు పక్క ఊర్ల నుంచే కాదు, మన సిటీ నుంచి కూడా సందు లేకుండా వేలాది మంది జనం పోటెత్తారు..రథం ముందర జనంతో శ్రీమన్నారాయణ నామస్మరణతో

ప్రత్యేకంగా ముస్తాబు చేసిన రథంపై గోదా-రంగనాథులను కూర్చోబెట్టి ఊరంతా తిప్పుతుంటే, దండం పెడుతూ రథం తాళ్లు లాగేందుకు జనం పోటీ పడ్డారు!





## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పై కావాలనే కుట్ర.. హరీష్ రావు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 17

కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పై కావాలనే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా చిట్ చాట్ లో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరవాత కూడా వైఎస్ పథకాలను కొనసాగించామని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక కేసీఆర్ పేరు ఉండొద్దనే పథకాలు తొలగిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వచ్చిన తరవాతే రైతు బీమా పథకాన్ని తొలగించారని చెప్పారు. రైతు బీమా ప్రపంచానికే ఆదర్శం అని వ్యాఖ్యానించారు. 1999లోనే ల్యాండ్ సీలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు. 22ఏ కింద భూములను పెట్టి అయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా భూములను నిషేదిత జాబితాలో పెట్టారని, సరూర్‌నగర్, కొండాపూర్, మాదాపూర్, శ్రీనగర్ కాలనీల్లోని భూమల్ని ప్రొహిబిషన్‌లో పెట్టారని చెప్పారు.

## యూపీలో జడ్జి సంచలనం..
## 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17

:ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌కు చెందిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కేవలం నాలుగు నెలల కాలంలోనే 10 వేర్వేరు కేసుల్లో 22 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఈ వరుస తీర్పుల నేపథ్యంలో దేశంలో మరణశిక్షల అమలుపై మరోసారి విస్తృత చర్చ ప్రారంభమైంది.ప్రభుత్వ న్యాయవాది వెల్లడించిన వివరాల ప్రకారం, జడ్జి రవికుమార్ దివాకర్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య



కాలంలో ఈ కీలక తీర్పులను వెలువరించారు. న్యాయవాది సమీర్ సఫీ హత్య కేసు, హోంగార్డు హత్య, హైవే దోపిడీ, ఆర్థిక లాభం కోసం కిడ్నాప్ చేసి హత్య చేయడం వంటి అత్యంత క్రూరమైన నేరాల్లో నిందితులకు ఈ కఠిన శిక్షలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో ఏడుగురికి, మే నెలలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టు 13 నాటికి మరో ఐదుగురికి మరణశిక్ష విధించారు.



## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే
## భారీ కుట్ర భగ్నం: అమిత్ షా

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17

పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ ఆస్తుల కేసులో కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ప్రశ్న..
## లక్నో హైకోర్టు ఉత్తర్వులపై స్టే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17:



కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు విచారణలో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు (సీబీఐ, ఈడీ), కేంద్ర ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంలో సీబీఐ, ఈడీ విచారణకు ఆదేశిస్తూ లక్నో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది.విచారణ సందర్భంగా కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ... ఈ కేసులోని ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని, ఇది ఆదాయానికి మించిన ఆస్తుల కిందకు వస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... "ఆరోపణలు అంత తీవ్రమైనవే అయితే మీ దర్యాప్తు సంస్థలు ఇన్నాళ్లూ ఎందుకు ఊరుకున్నాయి?

దర్యాప్తు లేదా విచారణ ప్రారంభించడానికి కోర్టుల నుంచి ఒత్తిడి లేదా ఆదేశాలు వచ్చే వరకు ఎందుకు వేచి చూశాయి? చట్టప్రకారం మీకున్న స్వయంప్రతిపత్తి అధికారాలతో సొంతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని ప్రశ్నించింది.

# నితిన్ నబిన్ కొత్త టీమ్ రెడీ..
## పురందరేశ్వరీ, వసుంధర రాజేకు కీలక బాధ్యతలు..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17


: బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ కొత్త జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. కీలక పదవుల్లో మార్పులు, చేర్పులు చోటుచేసు కున్నాయి. వసుంధర రాజే, రామ్ మాధవ్, పురంధేశ్వరి వంటి వారికి ఉపాధ్యక్ష పదవులు లభించాయి. స్మృతి ఇరానీ, పీయూష్ గోయల్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. అయితే, కొత్త టీమ్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం దక్కకపోవడం చర్చనీయాంశమైంది. అయితే తెలంగాణకు కొత్త జాతీయ కార్యవర్గంలో చోటు దక్కకపోవడం చర్చకు దారితీస్తోంది. గతంలో జాతీయ స్థాయిలో కీలక పదవుల్లో ఉన్న నేతలకు ప్రస్తుత కూర్పులో ప్రాధాన్యం తగ్గడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు వసుంధర రాజే, రామ్ మాధవ్, పురంధేశ్వరి వంటి నేతలకు ఉపాధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం బీజేపీ జాతీయ స్థాయిలో తీసుకున్న కీలక నిర్ణయంగా భావిస్తున్నారు.



## మోదీ కామెంట్స్ ఎఫెక్ట్- 'దిమాగీ నక్సల్ జనతా పార్టీ' పేరుతో సోషల్ మీడియాలో కొత్త అకౌంట్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చేసిన దిమాగీ నక్సల్ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్న వేళ, సోషల్ మీడియాలో కొత్త అకౌంట్ చర్చనీయాంశంగా మారింది. దిమాగీ నక్సల్ జనతా పార్టీ (ఏణచీబ్రీాబి×అ౹ఖు) పేరుతో ఉన్న ఆ కొత్త అకౌంట్?, మోదీ వ్యాఖ్యలపై వ్యంగ్యంగా స్పందిస్తూ పోస్టులు పెడుతోంది. అయితే ఆ అకౌంట్?ను ఎవరు మెయింటైన్? చేస్తున్నారని మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు.అయితే అకౌంట్? మొదలుపెట్టిన వెంటనే పెట్టిన పోస్టుల్లో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ ?సింగ్?ను ప్రస్తావించడం హాట్? టాపిక్?గా మారింది. "మేం భగత్ సింగ్ అనుచరులం. మా అకౌంట్లను సస్పెండ్ చేయడానికి లేదా మమ్మల్ని దేశ వ్యతిరేకులుగా ముద్ర వేయడానికి ప్రయత్నిస్తే, వారు భగత్?సింగ్?ను అవమానిస్తున్నారని గుర్తుంచకోండి" అంటూ పోస్ట్ పెట్టింది.




## తారాపీఠ్ ప్రమాదంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17:

పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తారాపీఠ ఆలయం సమీపంలోని ఒక హోటల్లో చెలరేగిన మంటల్లో ఏడుగురు భక్తులు మృతి చెందారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు. నాలుగంతస్తుల హోటల్లో మంటలు వేగంగా వ్యాపించాయి. లోపల వాడిన ఫైబర్ ప్యానెలింగ్, ఫాల్స్ సీలింగ్ వంటి పదార్థాల వల్ల దట్టమైన పొగ అలుముకోవడంతో, గాఢనిద్రలో ఉన్న భక్తులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. రెస్క్యూ టీమ్ సుమారు 11 నుండి 22 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని చికిత్స కోసం రాంపూర్హాట్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు.



## ఇరాన్‌పై అణ్వాయుధాలు ప్రయోగించాలనేదే ట్రంప్ ప్లాన్?'- అమెరికా మాజీ కాంగ్రెస్ సభ్యురాలి ఆరోపణ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17:



ఇరాన్‌పై అణ్వాయుధాలను ప్రయోగించే అవకాశంపై వైట్ హౌస్‌లోని ఉన్నతాధికారులు వ్యూహాత్మక సమావేశాలు నిర్వహిస్తున్నారని అమెరికా మాజీ కాంగ్రెస్ సభ్యురాలు మార్జోరీ టేలర్ గ్రీన్ ఆరోపించారు. ఈ ఉన్నత స్థాయి చర్చలు నిజంగానే జరుగుతున్నాయని, అణు దాడులకు సంబంధించిన నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం సరళీకరిస్తోందని ఎక్స్? వేదికగా పేర్కొన్నారు. ఇరాన్ ప్రస్తుతానికి అణు ఆయుధాన్ని తయారు చేసే స్థితిలో లేదని అమెరికా అంతర్గత ఇంటెలిజెన్స్ ఇచ్చిన నివేదికలను ట్రంప్ ప్రభుత్వం బేఖాతరు చేస్తోందని గ్రీన్ ఆరోపించారు. వాషింగ్టన్ తన సొంత నివేదికలను పక్కనబెట్టి, ఇజ్రాయెల్ ఇస్తున్న హెచ్చరికల ప్రభావంతోనే ఈ నిర్ణయాల వైపు మొగ్గు చూపుతోందని ఆమె విమర్శించారు. ఇరాన్‌పై అణు దాడి చేయాలనే అమెరికా నిర్ణయం వల్ల తీవ్రమైన అంతర్జాతీయ పరిణామాలు ఎదురవుతాయని ఆమె హెచ్చరించారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/





# చీరలో ప్రియా హెగ్డే..

## సాంప్రదాయ గ్లామర్‌కు కొత్త టచ్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17:**

ప్రముఖ నటి ప్రియా హెగ్డే తన లేటెస్ట్ లుక్‌తో కిర్రాక్ అనిపించింది. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిన ఈ ముద్దుగుమ్మ అందం, హుందాతనంతో అందరి చూపు తనవైపే తిప్పుకుంది. ఇక సినిమాల్లో భావోద్వేగ నటనతో ఆకట్టుకుంటున్న ప్రియా.. తన గ్లామర్‌తోనూ ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. చీర కట్టింది.. చూపులు కొట్టింది.. ప్రియా హెగ్డే లుక్ అదిరింది!



# మాలవిక మోహనన్ అందాల మోత..

## నెటిజన్లకు నిద్రే పోత..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17:**

ముంబై ముద్దుగుమ్మ మాలవిక మోహనన్ మళ్లీ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది . తాజాగా ఆమె చేసిన ఫోటోషూట్‌లో క్లాసిక్ లుక్‌తో పాటు మోడ్రన్ టచ్ ఇచ్చి అభిమానుల గుండెల్లో గుబులు రేపింది. తెల్లని ఔట్‌ఫిట్‌లో కాలాతీతమైన సొగసును చిందిస్తూ, తన స్టైలిష్ పోజులతో నెటిజన్లను ఫిదా చేసింది.

# బన్నీ డబుల్ ధమాకా..

## నవంబర్ నుంచే 'ఏఏ23' షురూ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్ న్యూస్.. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'ఏఏ23' సినిమా నవంబర్ నుంచే లాంచ్ అయ్యి.. ఆ వెంటనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు టాక్. ప్రస్తుతం అట్లీతో 'రాకా' సినిమా చేస్తున్న బన్నీ.. ఇటు 'రాకా', అటు లోకేష్ మూవీ షూటింగ్స్‌ను ఏకకాలంలో నడిపించనున్నాడట. దీంతో రెండు సినిమాలు తక్కువ గ్యాప్‌లోనే థియేటర్లలోకి వచ్చే ఛాన్స్ ఉందని సమాచారం.



# బ్లాక్‌లో రాకుల్..

## లుక్ అదుర్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17:**


బ్యూటీ క్వీన్ రాకుల్ ప్రీత్ సింగ్ బ్లాక్ ఎన్సెంబుల్‌లో అదిరిపోయే స్టైల్‌తో ఫ్యాషన్ ఫీవర్ పెంచేసింది. తెరపై తన టాలెంట్‌తో మెప్పిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఫ్యాషన్ వరల్డ్‌లోనూ తన స్టైలిష్ లుక్‌తో అందరి చూపు తనవైపె తిప్పుకుంటోంది.సింపుల్‌గా కనిపిస్తూనే సూపర్ క్లాసీగా ఉన్న రాకుల్ లుక్‌కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. బ్లాక్ డ్రెస్.. బ్యూటీ షాక్.. రాకుల్ లుక్ ఫుల్ కిర్రాక్!

# పింక్ బికినీలో కృతి సనన్.. బీచ్‌లో బ్యూటీ బొనాంజా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17:**

బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ తన లేటెస్ట్ బీచ్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. పింక్ బికినీ లుక్‌లో సముద్రం ఒడ్డున అదిరిపోయే పోజులతో గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. ఎండాకాలం వేడికి తన స్టైలిష్ లుక్‌తో మరింత హీట్ పెంచేసింది.కృతి లుక్ చూసిన నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా.. "బీచ్‌లో బ్యూటీ కిర్రాక్" అంటూ ఫ్యాన్స్ కామెంట్లతో హంగామా చేస్తున్నారు.






# ఖాకీలో ప్రభాస్..

## జైల్లోకి సైలెంట్ ఎంట్రీ.. గూస్‌బంప్సే!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 17:**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్--సందీప్ రెడ్డి వంగా కాంబోలో వస్తున్న 'స్పిరిట్'పై హైప్ మామూలుగా లేదు. తాజాగా వైరల్ అవుతున్న టాక్ ప్రకారం.. సినిమా ఓపెనింగ్ సెంట్రల్ జైల్లో భారీ గందరగోళంతో ఉంటుందట. ఖాకీ యూనిఫామ్‌లో ప్రభాస్.. పాత హిందీ పాట వింటూ కూల్‌గా జైల్లోకి ఎంట్రీ ఇచ్చే సీన్ అదిరిపోతుందనే టాక్ నడుస్తోంది. భారీ డైలాగులు, డ్రమ్స్‌కు బదులు డార్క్ అండ్ సైలెంట్ మూడ్‌లో ప్రభాస్‌ను వంగా పరిచయం చేయనున్నాడట. ఖైదీలకు భయం.. ప్రభాస్‌కు కూల్.. 'స్పిరిట్' ఎంట్రీ ఫుల్ కిర్రాక్.. కాగా, ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా.. వచ్చే ఏడాది మార్చి 5న రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



# 'ఫ్రెండ్స్‌తో పడుకో'.. మొగడి దారుణ వేధింపులు.. గర్భిణీ భార్య పాపం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17**

మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్ ప్రాంతంలో ఓ మహిళ తన భర్తపై సంచలన ఆరోపణలు చేసింది. పెళ్లైనప్పటి నుంచి రూ.2 లక్షల నగదు, బంగారు గొలుసు కోసం వేధిస్తున్నాడని వాపోయింది. అంతటితో ఆగకుండా తన తోటి ట్రక్ డ్రైవర్లతో శారీరక సంబంధాలు పెట్టుకుని డబ్బులు తీసుకురావాలంటూ భర్త ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించింది. తాను గర్భంతో ఉన్నా కనికరం లేకుండా కొడుతున్నాడని, బలవంతంగా శారీరక సంబంధానికి ఒత్తిడి చేస్తున్నాడని కన్నీటిపర్యంతమైంది.

# భర్తను మింగేసిన భార్య కుట్ర..

## గుంతలో బతికుండగానే పాతిపెట్టే ప్లాన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17:**



మహారాష్ట్ర బారామతిలో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. షర్మిలా (38) తన భర్త ప్రవీణ్ జాదవ్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిందని ఆరోపణలు వచ్చాయి. ముందుగా జ్యూస్‌లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చి.. రెండు రోజుల పాటు స్పృహ లేకుండా చేసినట్లు భర్త తెలిపాడు. తర్వాత బ్యాట్‌తో దాడి చేసి, ఇంటి బాల్కనీలో ముందుగానే సిద్ధం చేసిన ఇటుకలు, సిమెంట్ గుంతలో అతడిని పడుకోబెట్టి పూడ్చేందుకు ప్రయత్నించిందట. అయితే గుంతలో ప్రవీణ్ చేయి కదలడాన్ని గమనించిన కార్మికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ప్రాణాలతో బయటపడ్డాడు.

# రూ.2 లక్షల జీతం ఉన్నా.. జాబ్ మానమన్నాడు!

## 'నో' చెప్పిన నందిని.. కిర్రాక్ డెసిషన్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17:**

బెంగళూరుకు చెందిన ఐటీ ఉద్యోగిని నందినికి నెలకు రూ.90 వేల జీతం. పెళ్లి సంబంధం చూసిన వరుడు నెలకు రూ.2 లక్షలు సంపాదిస్తున్నాడట. కానీ పెళ్లికి ముందే ఓ కండిషన్ పెట్టాడట.. "పెళ్లయ్యాక ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉండాలి" అని..అంతేకాదు.. కుటుంబ ఖర్చుల్లో సగం భరించాలంటూ షరతు పెట్టడంతో నందిని సంబంధాన్నే సింపుల్‌గా రిజెక్ట్ చేసింది. "స్వతంత్రంగా బతికే అమ్మాయిని ఎందుకు జాబ్ మానమంటారు?" అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నించింది. పోస్ట్‌కు భారీ స్పందన రావడంతో నెటిజన్లు నందినికి ఫుల్ సపోర్ట్ ఇస్తున్నారు. జీతం ఎంతున్నా.. ఆత్మగౌరవం, స్వాతంత్ర్యం కంటే పెద్దది కాదంటూ అమ్మాయి తీసుకున్న నిర్ణయాన్ని మెచ్చుకుంటున్నారు.

# సెల్ఫీ పేరుతో దారుణం.. ఏడాది పాపను యమునాలోకి విసిరేసిన తండ్రి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 17**

ఆగ్రాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యతో గొడవ తర్వాత ఏడాది వయసున్న కూతురితో సెల్ఫీ తీసుకుంటానంటూ వంతెనపైకి వెళ్లిన ఓ తండ్రి.. చిన్నారిని యమునా నదిలోకి విసిరేశాడు. ఆ తర్వాత భార్యను కూడా నదిలోకి తోసేందుకు ప్రయత్నించాడు. భార్య కేకలు వేయడంతో స్థానికులు, ప్రయాణికులు అక్కడికి చేరుకుని అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396